# ధర్మయుద్ధం

## "సీతాదేవి"

శ్రీహరి యువకుడు. అనుభవంలేని వాడు. తనలో వ్యక్తిత్వం ఉందంటాడు. ధర్మాన్ని చిత్తశుద్ధితో చేస్తాననే రకం. అనుభవంలేని మాట. కొన్ని సమయాల్లో అబద్ధం విధిగా ఆడాలె! లేకపోతే కొంపలు అంటుకుంటాయి! అంటుకున్నాక ఆర్పడానికి చచ్చేలా తాపత్రయపడేదీ మనమే... ఆరిపోయాక...అంతా అయ్యాక, అబద్ధం ఆడి ఉండాల్సిందిసుమా! అని అనకుండా ఉండలేం. శ్రీహరికి ఈ దెబ్బతో బాగా బుద్ధి వచ్చింది.

ముందే నాగరాజు, శ్రీమన్నారాయణలు చెప్పారు. "అబ్బాయి......నువ్వు వెడుతున్నది ఉప్పలపాడు. చేయబోయేది స్కూలు ఫయినల్ పరీక్షలకు వాచింగ్." ఈ ధ్వనిని అర్థం చేసుకోలేని అర్భకుడు కాదు శ్రీహరి. కోరగా చూసాడు. పిరికివెధవల్ని చూసినట్లు చూసాడు వాళ్లని శ్రీహరి.

"ఏం? తలతీసి మొలేస్తారా?" అనికూడా అన్నాడు.

అప్పుడు నాగరాజు అన్నాడు "తల తీయడం ఖాయం. మొలెయ్యక పోవచ్చుగాని." శ్రీహరి వినలేదు. పెడచెవిని పెట్టాడు.

"అదీ చూస్తానుగా!" అన్నాడు శ్రీహరి బింకంగా.

"నువ్వే చూస్తావుగా. ఉప్పలపాడు కుర్రాళ్లంటె సామాన్యులు కాదు. వాళ్ళ 'కోర్సు'ను 'ఫైనల్' చెసుకోవడంతో బాటు నిన్నుకూడా ఫైనల్ చెస్తారు వెధవ్వి; వెధవ్వేషంవేస్తే!" అన్నాడు నాగరాజు. శ్రీహరి నవ్విపారేసాడు విషయాన్ని.

"నవ్వినంత తేలిగ్గాదు." అన్నాడు శ్రీమన్నారాయణ.

"ఏమిట్రా! ఇలా బిగపట్టుకు ఛస్తున్నారు." శ్రీహరి వీరుడులా అన్నాడు.

హనుమంతరావు కూడా చెప్పిచూసాడు. "ఎదురీత ఈదడం మంచిదికాదు. నలుగురితోపాటు నారాయణ. మన ఒక్కరితోనూ ప్రపంచం ఉండదు. దాని ఆట ఆడుతుంది అది. మనం మడిబట్ట కట్టుకున్నా ప్రయోజనం లేదు."

శ్రీహరి ఇంకా వినలేదు. నాగరాజుకు కోపం వచ్చింది.

"నువ్వు మొండిఘటానివి. నీ తిక్క నీది. ఇతరులు చెప్పింది వినకపోవడమే నీ పిచ్చి. పోనీ ఎందుకు చెప్పతున్నారో వినిపించుకోవు. అంతా కళ్ళుమూసుకున్నా నీవు అర్థంచేసుకోవు. వేనకు వేలు ఘట్టాలు సోదాహరణంగా చెప్పతున్నా నువ్వు లక్ష్యపెట్టవ్." ఇలా కూకలేసాడు నాగరాజు.

"నాకు క్రొత్త విధానాలు బోధించకండి. నా ఖర్మ నన్ను అనుభవించనీ!" ధర్మానికి ఎరగాబోతున్న ఉద్ధారకుడిలా మొహంపెట్టి అన్నాడు శ్రీహరి.

"అయితే ఛస్తావ్!" అన్నాడు నాగరాజు విసిగి.

"అయినాసరే...అది వీరమరణం అనిపించుకొంటుంది."

"నాబొందేం అనిపించుకోదూ?" నాగరాజుకు ఒళ్ళు మండింది. తెలుగుపండితులు పొట్టలు చెక్కలు చేసుకొన్నారు నవ్వలేక! నవ్వలేక సుడులు తిరుగుతూ "అమ్మ!" అని ఆయాసపడారు శ్రీహరి వెర్రిమొర్రి పిచ్చుకు! శ్రీహరి చాలా నింపాదిగా అన్నాడు. "ఏమైనా అనండి. నవ్వండి. పిచ్చి అనండి. నేను ఆత్మవంచనను చేసుకోలేను. నాధర్మాన్ని నిర్వహిస్తాను నా ధర్మ నిర్వహణలో ఏ ప్రమాదమైన వస్తువూ అడ్డు రాదు. రాలేదు కూడా! అని ధాటిని ఉప్పొంగించి అన్నాడు. కళ్లు మూసుకొని తలపైకెత్తి "తప్పుచేసిన వారిని నేను క్షమించలేను. క్షమించనయినా క్షమించగలనుగాని ప్రోత్సహించలేను."

"పోనీ...నువ్వొక్కపనిచేయి" హనుమంతరావు శ్రీహరి వైపు చూసాడు.

"ఏమిటది?"

"ఎమ్. సి."

"వీల్లేదు. నేను పిడుగులా ఉన్నాను. పిరికివాడిలా ఆపని చేయలేను."

"తర్వాతయినా పెట్టితీరతావ్"

"చూద్దాం!"

"సరే!" హనుమంతరావు శ్రీహరి కర్మకు శ్రీహరిని ఒదిలి పెట్టాడు.

శ్రీమన్నారాయణ చివరసారి ప్రయత్నించ పోగాడు.

"నాయనా! శ్రీహరీ! ఎందుకురా ఈ వెధవ్వేషాలు? పెద్దపులికి ఎదురెళతారట్రా? పిల్లలు గలవాడివి!"

"ఏవిధిరాతను తప్పించలేరు."

"ఇంతటి గడుగ్గాయికి ఎవ్వడు మాత్రము చెప్పగలడు...ఒక పదివేలకు ఇన్సూరయినా చేయి...పీక్కుతింటారు పిల్లలు వెధవ్వి!"

"కంపినీకి అన్యాయం చేయలేను. పదివేలకు ఇన్సూరుచేసే తాహతు నాకులేదు." అని శ్రీహరి వెళ్ళిపోయాడు.

అందరికీ ఆశ్చర్యంగా ఉంది శ్రీహరి తీరుచూస్తే. చేసేది మాస్టరుఉద్యోగం, చెప్పే మాటలు వీరునిమాటలు! ఆ బ్రహ్మ అదోలా ఉన్నప్పుడు చిన్నపొరపాటు చేసి ఉంటాడనుకున్నారు.

భార్య సుమంగళి చెప్పింది. సెలవు పెట్టమంది. తనమీద ఒట్టువేసి స్నేహితులు చెప్పినట్టు చేయమంది. శ్రీహరి వినుక్కొన్నాడు. ఏమిటీభయం? ఏమిటీ పిరికితనం? ఎందుకీ నిరుత్సాహపు మాటలు? ఏమిటీ చీకటిచారలు!!

సుమంగళి కడసారి ఆయుధం ప్రయోగించింది. కన్నీరు!! శ్రీహరి చూసాడు. శ్రీహరి ఏనాడూ తనభార్య కన్నీరు చూడలేదు. సుమంగళి కన్నీరుతో తనపిల్లల్ని నలుగుర్నీ శ్రీహరిదగ్గరగా చేర్చింది. శ్రీహరి కరిగిపోయాడు. ఊగిపోయాడు. నాలో నాకుతెలియకుండా బలహీనత ఆవహిస్తోంది అనుకున్నాడు. సుమంగళి అంది "నన్ను చూసి కాకపోయినా.....పిల్లలు" అని బావురుమంది.

విసురుగా శ్రీహరి సుమంగళిని సమీపించాడు. సుమంగళి తలను తనచేతుల్లోకి తీసుకున్నాడు. "సుమంగళీ" అని గాద్గద స్వరంతో అంది. సుమంగళి చేరగని కన్నీళ్ళతో శ్రీహరిని చూసింది. శ్రీహరి చిన్నసైజు అభిమన్యుడిలా ఉన్నాడు. శ్రీహరి సుమంగళి కన్నీరు తుడిచాడు. బాధగా, బరువుగా అన్నాడు.

"ఛ! తప్పుకదూ! తప్పు! నువ్వు శ్రీహరి భార్యవి, నువ్వు శ్రీహరి భార్యవి సుమంగళీ. శ్రీహరిభార్యవి." అన్నాడు. ఆ అనడంలో, తాను చేయగలిగిందేమీ లేదని, తన పరి

అన్ని విధాలా సహకరించాలనే కొంతు తన కుందని తెలియచేస్తున్న ధ్వని ఉంది. సుమంగళి కూడా భర్తమాట కాదనలేదు. భర్త ఎప్పుడూ ఆడితప్పనివాడు. ఆదర్శవాది. ధర్మనిష్టాపరుడు. తానెందుకు కాదనవలె! తనుకూడా తగ్గ భార్య అనిపించుకోవాలి. ప్రజలు మెచ్చుతారు! ప్రజలు మెచ్చక పోయినా భగవంతుడు మెచ్చుతాడు. దేవతలు పువ్వులు కురిపిస్తారు. దుందుభులు మ్రోగిస్తారు!!

"వెళ్ళిరండి!" అంది.

శ్రీహరి భార్యను చూసాడు 'నిజమా!' అన్నట్టు.

"అవును వెళ్ళిరండి, మీ ధర్మనిర్వహణలో ఏది అడ్డురాదు. అడ్డు రాకూడదు. ధర్మకార్యం దైవకార్యం వంటిది. ఆ ధర్మాన్ని ఖండించాలి. ధర్మాన్ని నిలబెట్టండి. ధర్మం నాలుగు పాదాలా నడవాలి. ధర్మం జయిస్తుంది, ధర్మం జయిస్తుంది" అని సుమంగళి వాలిపోయింది.

శ్రీహరి బస్సు ఎక్కాడు. కండక్టరుతో "ఉప్పలపాడు" అన్నాడు. "పంతులారు... వాచింగ్ కేమిటి?" అన్నాడు ఒక ఎరిగిన గణపతి.

"ఆ! మరే!" అన్నాడు శ్రీహరి.

"కాస్త జాగ్రత్త" అని ఖంగున నవ్వాడు కెంకుసీటూ గలగలమన్నాయి. వెధవ ధ్వని!

శ్రీహరికి ఎప్పుడు బస్సు దిగిపోదామా అనిపించింది. ఉప్పలపాడు హైస్కూలు పక్కా బిల్డింగు. 'పోరగో'లో ప్రవేశించి స్కూలు పైభాగాన్ని చూస్తూ "అధర్మాన్ని, అవినీతిని ఖండిస్తాను" అనుకున్నాడు. ఆకాశాన్నంటుతున్న ఆ మేడ అంతా అధర్మ, అవినీతిమయం అనుకొన్నాడు శ్రీహరి. అలా అనుకోవడానికి కారణం......ఉప్పలపాడు హైస్కూలు స్కూల్ ఫైనల్ పరీక్షల సమగ్రచరిత్రలో ఎక్కువభాగం పుచ్చుకొన్నది అది ఒక్కటే!

"ఈ దెబ్బతో గోవింద!" అని తనలో తాను నవ్వుకొన్నాడు శ్రీహరి.

అలా నవ్వుకుంటూంటే...

"కాలానికి ఎదురీత ఈదడం మంచిది కాదు. పరిస్థితితో పంతం వేయకు" అన్న సుపరిచితమైన ఒక మిత్రుని గొంతు వెనక నుంచి అంటున్నట్లయింది. "అంతా పిచ్చి!" అని వళ్ళు ఒకసారి దులుపుకున్నాడు. శ్రీహరి.

పరీక్షలవుతున్నాయి. అంతా ప్రశాంతంగా జరుగుతోంది. స్కూలు పిల్లలు పెద్ద సిపాయిల్లా ఉన్నారు. శ్రీహరి వాళ్ళని చూచి జడలలేదు. కంపించలేదు. తన ధర్మాన్ని తాను సక్రమంగా నిర్వర్తిస్తున్నాడు. "నీ ధర్మాన్ని నీవు, జాగరూకతతో చేయడమే, అది ఇతరులకు హాని కలిగించవచ్చు అనే సత్యంను శ్రీహరి లెక్కచెటలేదు. తన ధర్మనిర్వహణ తనకు బాధపోటని ఎలా ఊహించ గలడు?

* * *

శ్రీహరి చావుబ్రతుకుల మధ్య ఉన్నాడు. శ్రీహరి భార్య చిన్నకుర్రాణ్ణి ఒడిలో పెట్టుకొని శూన్యంలోకి చూస్తోంది కన్నీళ్ళతో! పిల్లలు బావురుమన్నట్లు చూస్తున్నారు గాయాలకట్లతో వికృతంగా పడిఉన్న తమ నాన్నను. మిత్రుడు శ్రీమన్నారాయణ, చాలసేపు శ్రీహరిని చూసి "శ్రీహరీ!" అని ఒక్కసారి ఘొల్లుమన్నాడు. శ్రీహరి మనలో లేడు. ధర్మయుద్ధంలో చావగొటబడ్డాడు శ్రీహరి. శ్రీహరిని చూస్తూ నాగరాజు ఒకసారి మూలిగి..."ఇది ఎవరి తప్పూ కాదు. అంతా నీదే శ్రీహరీ!" అని కళ్ళనీళ్ళు తుడుచుకున్నాడు. డాక్టరు వచ్చాడు. శ్రీహరికి '(డెస్సింగు' చేసాడు. ఏవో ఇంజక్షనులు వ్రాసియిచ్చాడు. శ్రీమన్నారాయణ ఆ 'చీటీ'ని చూస్తూ ఏంచేయ నన్నటు చూసాడు. సుమంగళి కర్థమైంది. చంటికుర్రాణ్ణి కూర్చోపెట్టి, కన్నీళ్లు తుడుచుకొని..."శ్రీమన్నారాయణ గారూ! ఇవి మార్చి మందుపట్టండి వేగిరం..." శ్రీమన్నారాయణ "మాంగళ్యం" అని బాధగా ఒక్కమాటున అని గొంతులో చేరుమాలును కుక్కుకున్నాడు. సుమంగళి ఎదురుగా


SEWING AND EMBROIDERY

Exhibition

కుట్టు, బుటేదారు కళను పునరుద్ధరించుటకై ఈ పోటీ దేశవ్యాప్తముగా ఏర్పాటు చేయబడినది. ఈ పోటీలో అందరు పాల్గొనవచ్చును. పోటీలో ప్రవేశింప ఎట్టి రుసుము లేదు. మీ సమీపమందుగల ఉషా డీలరు వద్దగాని జే ఇంజనీరింగ్ వర్క్సు లిమిటెడ్, కలకత్తా-31 వారినుండిగాని పూర్తి వివరములు తెలిసికొనండి.

OVER Rs.7000 TO BE WON IN PRIZES

ORGANISED BY THE MANUFACTURERS OF USHA SEWING MACHINE

జే ఇంజనీరింగ్ వర్క్సు లిమిటెడ్, కలకత్తా-31.

మేష్టరు: ఏరా! వేణూ! నేనిచ్చిన ఎనిమిది లెక్కలు చేశావా?

కుర్రాడు: వాటిల్లో అయిదు చెయ్యటం రాదండి. అందుకని చెయ్యలేదండి. మిగతా మూడు వచ్చినవేనండి. అందుకని అవికూడా చెయ్యలేదండి.

* * *

మే: ఏరా సోమూ! రోజూ హోంవర్కులో రెండో మూడో తప్పేవి. ఇవ్వాళ అన్ని లెక్కలూ తప్పిన వేమిరా?

కు: మరేండి.....మా నాన్న చేశాడండి.

కె. సర్వలక్ష్మి, (రాజమండ్రి)

వ్రేలాడుతున్న గాంధీ ఫోటోను చూసింది 'చూసావా తండ్రీ!" అన్నట్లు.

"డాక్టర్! మా శ్రీహరి బ్రతుకుతా డంటారా?" అన్నాడు నాగరాజు.

"ఇప్పుడేమీ చెప్పలేను. ఓవర్ బ్లీడింగ్. నాగరాజు వణికిపోయాడు. శ్రీహరిపోతే... భూమాత కంపించింది. సుమంగళి, పిల్లలూ వీధిలోపడ్డారు ఒక పెనుగాలికి...ఇంటింటా తిరుగుతూ బిచ్చమెత్తుతున్నట్లనిపించింది నాగరాజుకు. నాగరాజు హడలిపోయాడు. శూన్యంలోకి చూస్తూ రెండు చేతులూ జోడించి నమస్కరించాడు నాగరాజు! నాగరాజుకు ఏం చెయడానికీ తోచింది కాదు. శ్రీమన్నారాయణకు ఇవేం పట్ట లేదు. శ్రీహరికి పరిచర్యలు చేస్తున్నాడు. శ్రీమన్నారాయణను నాగరాజు పిల్చి...

"శ్రీహరి బ్రతకడు" అని దుంఖంతో చావురుమన్నాడు నాగరాజు. సుమంగళి వింది. చిత్రం! ఏడవలేదు సుమంగళి! అతి నింపాదిగా అంది. "మావారు బలి అయ్యారు!"

నాగరాజు ఏమి అనుకున్నాడో ఏమో, ఈమాట వినగానే, విసురుగా రోడ్డుమీదకు వెళ్ళాడు. హెడ్మాస్టరు దగ్గరకు వెళ్ళాడు. చెప్పాడు. "శ్రీహరి పరిస్థితి విషమించింది."

హెడ్మాస్టరు నిర్ఘాంతపోయాడు. ఆయన కూడా వచ్చి చూసాడు. "అవును. పాపం" అన్నాడు. జాలిపడ్డాడు. ఆ వేళ నలుగురు మాస్టర్ల దగ్గరా అన్నాడు. "చూసారా! శ్రీహరి చావుబ్రతుకుల మధ్య ఉన్నాడు. నేను ఆనాడే చెప్పాను. మన ఆత్మలూ... అవి...అంటే లాభం లేదు. ఎవరిగోడవ వారు చూసుకోవాలె. పరిస్థితిని అర్థం చేసుకు తిర గాలె. లేకపోతే విషమ పరిస్థితి తప్పదు." హెడ్మాస్టరు చెప్పిం దేమిటి? శ్రీహరిచావును శ్రీహరి కోనుక్కున్నాడు. అంతేగా? నాగ రాజు ఎగిరిపడ్డాడు. "మన డిపార్టుమెంటుకు రాయకూడదా ఇలా ఉంది పరిస్థితి అని?" హెడ్మాస్టరు అన్నాడు. "అనుభవం లేనిమాట. ఎక్కడో ఉప్పలపాడు నాచింగుకు వెళ్ళడ మేమిటి. అక్కడ దెబ్బలు తినడ మేమిటి? నేను వ్రాయడమేమిటి? అది ఉప్పలపాడు హెడ్మాస్టరు చేయవలసినపని. పైగా డిపార్టుమెంటు ఏం చేస్తుంది? డిపార్టు మెంట్ చెప్పుతుంది చివరన శ్రీహరికి 'టాక్టు' లోపమని."

నాగరాజు నేరుగా ఉప్పలపాడు పోయాడు. ఉప్పలపాడు హెడ్మాస్టరు కాఫీ తెప్పించాడు నాగరాజుకు. నాగరాజు వెంటనే అడిగాడు.

"శ్రీహరి చావుబ్రతుకుల మధ్య ఉన్నాడు. దినికి మీ సమాధానం?

"ఏమీ తెలియని పిల్లలు ఏవో చేస్తారు తెలియక! మనం చేయమంటామా? పైగా మా పిల్లలు ఎప్పుడూ ఇటువంటిది చేయలేదు. ఈ ఏడు దురదృష్టంకొద్దీ ఇలా జరిగింది. కాలం వెధవది. పైగా కొస్త..."

"నమలకండి మాటల్ని. ఏమీ తెలియని పిలలు!! శ్రీహరి మృత్యుప్రాంగణంలో ఉన్నాడు. మందు ఇప్పించడానికి కూడా కానీ లేదు."

"ఇందులో నేనేం చేయగలను? కాలం వెధవది. చెడ్డరోజులు వచ్చినపుడు ఓపిక పట్టడం మంచిది. పోలీసు దర్యాప్తు జరుగు తోంది. ఏమైనా...మీ శ్రీహరిగారు అంత ముక్కుకు సూటిగా పోవడం మంచిది కాదు. ఇంకా ఈ సెంటరు నయం"

"మరో సెంటరయితే అక్కడే చచ్చును వెధవ! కదూ?" నాగరాజు మండి అన్నాడు హెడ్మాస్టరు మాట్లాడ లేదు.

* * *

సుమంగళి మాంగళ్యం గట్టిది. పిలలు అదృష్టవంతులు. శ్రీహారికి ఇంకా ఈ భూమిమీద నూకలున్నాయి. నాగరాజు, శ్రీమన్నారాయణల మనసులు మంచివి. వారి మంచితనం శ్రీహారికి శ్రీరామరక్ష అయ్యింది. శ్రీహారి బ్రతికి బట్టకట్టాడు. సుమంగళి కళ్ళు మిల మిల మెరిసాయి. శ్రీ హారిని మందలించింది సుమంగళి. శ్రీ హారి కదిలిపోయాడు. శ్రీ హారి సుమంగళిని చేతు ల్లోకి తీసుకొని "ఇక నీమాట వింటాను సు" అన్నాడు. పిచ్చి! మిత్రులతో "మీ మాట కాదనను" అని అన్నాడు.

శ్రీమన్నారాయణ వీధి గదిలో వాలు కుర్చీపై పవళించి తనలో తాను అను కొన్నాడు. "నా 'లైఫ్' కు సెక్యూరిటీ భార్యామిత్రులు!" ★

ఒకడు: హైకోర్టులో వాడి 'సూట్' పోయిందిట.

రెండో: తొడుక్కొని ఉన్న 'సూట్' కూడా పోయిం దంటే కోర్టులలో చాలా చిత్రమైన దొంగ లుంటా రన్నమాట.

* * *

ఒకడు: ఎల్లమంద ఏమయ్యా డురా? బొత్తిగా కనిపించటం లేదు!

రెండో: వాడికేమండి! వాడు విదేశాలకు వెళ్ళి మంచి పేరు సంపాదించాడు!

మొదటి: ఎలాగా?

రెండో: మీకు తెలీదూ? ఇప్పుడు వాడిపేరు 'ఆల్‌మండ్'.

* * *

ఒకరు: రాత్రి వాళ్ళింట్లో దొంగలు పడ్డారుట!

రెండో: పాపం! వాళ్ళ జీవితం ఎప్పుడూ పడటంతోనే సరి పోతుంది. ఇవాళ ఉదయం జెయిల్లో కూడా పడ్డారుట.

* * *

భార్య: ఇంట్లో నువ్వులు అయి పోయినవండి!

భర్త: కాసేపునవ్వుతూ కూర్చో లేవూ? నవ్వులల్లా నువ్వు లవుతయ్‌గా!

ఎల్. వెంకటేశ్వర్లు, గుంటూరు.